క్లుప్తంగా

బాలల హక్కులను కాపాడాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిరాప్రియదర్శిని

నందికొట్కూరు: బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని, జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం, నేషనల్ లోక్‌అదాలత్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలలకు తల్లి కడుపులో నుంచి హక్కులు వస్తాయని చెప్పారు. భ్రూణహత్యలు చట్టపరంగా నేరమన్నారు. నేషనల్ లోక్‌అదాలత్ డిసెంబర్ 9వ తేదీన జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎక్సైజ్ శాఖ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

గువ్వలకుంట్లలో భూ సర్వే

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో భూ సమస్యలకు చెక్ పెట్టేందుకు జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష కార్యక్రమం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా సోమవారం తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో వీఆర్వో శేఖర్ పర్యవేక్షణలో హద్దుల ఏర్పాటుకు సర్వే నిర్వహించారు. టెక్నికల్ సిబ్బందితో డ్రోన్‌తో గ్రామం నలుమూలల సర్వే చేశారు.

నేడు ఆలయాల వార్షికోత్సవం

వెలుగోడు: స్థానిక జమ్మినగర్‌తండాలో వెలసిన సేవాలాల్, మారెమ్మ దేవత ఆలయాల 14వ వార్షికోత్సవం మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దేవతలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, సాయంత్రం 5 గంటలకు భోగ్ కార్యక్రమం, ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

బైకులు దగ్ధం

శ్రీశైలంప్రాజెక్ట్: లింగాలగట్టు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు బైకులు పూర్తిగా దగ్ధమయ్యాయి. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం సమీపంలో ఉన్న లింగాలగట్టు గ్రామానికి చెందిన చింతకాయల రమణ, యజ్జల రమణలకు చెందిన అపాచి, ప్లాటినా బైకులు ఒకే చోట పార్కింగ్ చేసి ఉండగా.. గుర్తు తెలియని వ్యక్తులు వాటికి నిప్పు అంటించి తగులబెట్టినట్లు బాధితులు టూ టౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి ఏఎస్‌ఐ రాములు నాయక్ చేరుకుని పరిశీలించి కేసులు నమోదు చేశారు.

నాటుసారా పట్టివేత

మిడుతూరు : మండల పరిధిలోని జలకనూరు గ్రామం వద్ద నాటుసారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ జగన్‌మోహన్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు జలకనూరు గ్రామంలో నాటుసారా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారన్నారు. నాటుసారా అమ్ముతున్న పార్వతి అనే మహిళను అరెస్టు చేసి 20లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఆర్గానిక్ పంటలతో ఆరోగ్యం

నందికొట్కూరు రూరల్ : రైతులు ఆర్గానిక్ పంటలను సాగు చేయడం వలన ప్రజల ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని తహసీల్దార్ రాజశేఖర్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు సాగుచేస్తున్న పంటల్లో ఎక్కువగా క్రిమి సంహారక, రసాయనిక మందులను వాడకూడదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శోభారాణి, ఏపీవో అలివేలు, ఏవో షేక్షావలి, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

మహానంది: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే వైద్యులు నిర్ణీత వేళలు పాటించాలని నంద్యాల జిల్లా డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. మండల కేంద్రమైన ఎం.తిమ్మాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం రూ.9 లక్షలతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించి వైద్యులు డాక్టర్ భగవాన్‌దాస్, ఎంపీహెచ్‌ఈఓ హుసేన్‌రెడ్డి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కులగణనతో సామాజిక న్యాయం



మహానందిలో వడిత్యా శంకర్ నాయక్

మహానంది: మహానందీశ్వరుడి సన్నిధిలో ఆంధ్ర ప్ర దేశ్ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ సోమవారం పూజలు నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గౌరవం పెరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా కులగణన త్వరలోనే పూర్తవుతుందన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్, సహాయ కార్యదర్శి రవినాయక్, వైఎస్సార్‌సీపీ ఎస్టీ జోనల్ ఇన్‌చార్జ్ శంకర్ నాయక్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియామారూఫ్, పార్టీ అధ్యక్షులు



తంగడంచలో పార్టీ పతాకావిష్కరణ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ముసలిమడుగులో డ్యాష్ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి



కోనేటమ్మపల్లెలో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రవియాదవ్



లక్ష్మాపురంలో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న పార్టీ శ్రేణులు

ప్రజల కష్టాలనెరిగిన ముఖ్యమంత్రి జగనన్న

- నవరత్నాల ద్వారా ప్రజా సంక్షేమం
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- తుమ్మలూరు గ్రామంలో 'పల్లెకు పోదాం'


పాములపాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రజల కష్టాలను దగ్గరి నుంచి చూశారని, వాటి పరిష్కారానికి అనువుగా సంక్షేమ పథకాలతో పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. సోమవారం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుమ్మలూరు గ్రామ పంచాయతీలో 33 పథకాలకు సంబంధించి రూ.25,73,83,356 గ్రామ ప్రజలకు చూరిన లబ్ధి వివరాలతో కూడిన డ్యాష్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో రాష్ట్రంలో పేదల సమస్యల పరిష్కారం, ఆర్థిక పరిపుష్టి సాధించేలా అమలవుతున్నాయన్నారు. జగనన్న శాశ్వత భూరక్షతో భూముల రీ సర్వే చరిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. రైతులకు పైసా కూడా ఖర్చు లేకుండా పొలం బౌండరీ రాళ్లువేయిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేస్తున్నామని వివరించారు.

జీఓ 98 విషయం సీఎం దృష్టికి

నియోజకవర్గంలోని ప్రతి పల్లెను సందర్శించి కష్టకాలంలో అండగా నిలబడ్డానని చెప్పుకొచ్చారు. తుమ్మలూరు గ్రామానికి చెందిన కూలీలు ప్రకాశం జిల్లాలో ఉంటే వారిని ప్రత్యేక బస్సులో సగ్రామానికి చేర్చిన విషయాన్ని గుర్తు చేశారు. 98జీఓ వారి కోసం అసెంబ్లీలో ప్రస్తావించానని, సీఎం దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. పిల్లలను మంచిగా చదివించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రత్నరాధిక, ఈఓపీఆర్డీ శ్రీనివాసులునాయుడు, ఏఓ ఫణీశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, సర్పంచులు రుద్రవరం రామస్వామి, చెలిమిల్ల కోట్ల చంద్రారెడ్డి, ఇస్కాల మౌలాలి, వేంపెంట మానిక్యమ్మ, కో ఆప్టెడ్ ముర్తుజావలి, పీఎంసీ చైర్మన్లు షేక్షావలి, మాలిక్, నాయకులు రాముల మ్మ, మధుసూదన్‌రావు, ముడియాల రమణారెడ్డి, కేశవ్ గౌడు, రాజన్న, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే పేదల అభివృద్ధి

ఆత్మకూరు: రాష్ట్రంలో పేదల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్ అన్నారు. పట్టణంలోని కిశన్‌సింగ్ సచివాయల పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కిశన్ సింగ్‌వీధి పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.31,65,43,012లు లబ్ధిదారులకు అందాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పార్వతి, రాజగోపాల్, స్వామి, షఫివూన్, సుల్తాన్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డ్యాష్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

జగనన్నతోనే ప్రజాసంక్షేమం సాధ్యం

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందని ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం తంగడంచ సచివాలయం వద్ద సర్పంచ్ ఈశ్వరరెడ్డి అధ్యక్షతన మానమ్మకం నువ్వే జగన్ - పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. తంగడంచ గ్రామానికి 38 సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.19,18,61,514ల నిధులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవణమ్మ, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, నాయకులు దినేష్, గోకారి, సురేష్, దొడ్డాసుధాకర్, హరికృష్ణ, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

కొత్తపల్లి: పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో సర్పంచు జమిలాబీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డిల అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.10,40,27,950 లను ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, కో–ఆప్టెడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, జేసీఎస్ మండల కన్వీనర్ పి.నాగలక్ష్మీరెడ్డి, శివపురం ఎంపీటీసీ శివన్న, ఎర్రమఠం సర్పంచు బాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన

నందికొట్కూరు రూరల్ : ప్రజల ముంగిటకే సంక్షేమ పాలనను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రవియాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోనేటమ్మపల్లె గ్రామంలో వైనీడ్ఏపీ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, యార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ రాహత్, సింగిల్‌విండో చైర్మన్ సతీష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

పగిడ్యాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని సచివాలయ కన్వీనర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, పీఎంసీ చైర్మన్ మహబూబ్‌బాషా అన్నారు. సోమవారం మండలంలోని పాత ముచ్చుమర్రి, లక్ష్మాపురం గ్రామాల్లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని చేపట్టారు.

రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

మిడుతూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాసపేట గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మండల కన్వీనర్ తువ్వాలోకేష్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా వైఎస్ జగన్ పాలన

వెలుగోడు: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వెలుగోడు–1వ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం–1 పరిధిలో అక్షరాల 32కోట్ల 61లక్షల 87వేల 659రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, సర్పంచ్ వేల్పుల జయపాల్, మండల కార్యదర్శి కే. రామ్మోహన్‌రెడ్డి, గొల్ల ఆంజనేయులు, తెలుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు గౌరవం

మహానంది: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదలకు గౌరవం చేకూరిందని, ఆ ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని మహానంది మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొమ్మా పాల మహేశ్వరరెడ్డి తెలిపారు. మహానందిలో సోమవారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మహానంది గ్రామ పరిధిలో చేకూరిన రూ. 14.87కోట్ల లబ్ధికి సంబంధించిన సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చలంచలం శిరీష, ఎంపీటీసీ బంగి వెంకటేశ్వర్లు, మహానంది ట్రస్టుబోర్డు మెంబర్ గంగిశెట్టి మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ అవుతు జయసింహారెడ్డి, నాయకులు అవుతు సాంబిరెడ్డి, భూమా సుబ్బరామయ్య, బీకే స్వామిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం

మహానంది: పేదల కష్టసుఖాలు తెలిసిన జననేత, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని బండిఆత్మకూరు మండల అధ్యక్షుడు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామంలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అందిన రూ. 16.09 కోట్ల సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, జేసీఎస్ ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొంగీస శివశంకర్, భూమా రఘునాథరెడ్డి, సొసైటీ చైర్మన్ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన

నందికొట్కూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన సాగుతోందని చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 13వ సచివాలయం పరిధిలోని 13, 14, 16, 17, 27వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని ప్రజలకు సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ–నాన్ డీబీటీ కింద రూ.13,63,83,805, అభివృద్ధి పనులకు రూ. 7,62,80,85,290 (మొత్తం రూ. 21, 44. 85. 059) ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రహత్, మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు శాంతకుమారి, అశోక్, అబ్దుల్ రవూఫ్, సమీరాబాను, చిన్నరాజు, నాయుబ్, చాంద్‌బాష, హమీద్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, నాయకులు ఉస్మాన్‌బేగ్, జబ్బార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నందికొట్కూరులో జెండాను ఎగరవేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి



మాసపేటలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మండల నాయకులు



వెలుగోడులో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మహానందిలో జెండావిష్కరణ చేస్తున్న నాయకులు



బండిఆత్మకూరులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న కన్వీనర్, నాయకులు

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు



క్యూలను పరిశీలిస్తున్న ఈఓ, చైర్మన్

శ్రీశైలంటెంపుల్: భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారిచక్రపాణిరెడ్డి, ఈఓ డి. పెద్దిరాజు అధికారులను ఆదేశించారు. కార్తీకమాసం సందర్భంగా దేవస్థానంలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో కలిసి క్యూకాంప్లెక్స్, క్యూలైన్లను, సిద్ధరామప్ప కాంప్లెక్స్‌ను సందర్శించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఈఓ మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రాన్ని స్వచ్ఛ శ్రీశైలంగా ఉండేందుకు స్థానికులు దుకాణదారులు, యాత్రికులతో సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌శాస్త్రి, సహాయ కార్యనిర్వాహణాధికారి ఎం.ఫణిధర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కిడ్నాప్ కథ సుఖాంతం



తండ్రితో విద్యార్థి విష్ణువర్ధన్

పాములపాడు: విద్యార్థి కిడ్నాప్ కథ సుఖాంతమయ్యింది. మూడు రోజుల క్రితం అదృశ్యమైన మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ 5వ తరగతి విద్యార్థి జూటూరు గ్రామానికి విష్ణువర్ధన్ సోమవారం రాత్రి తల్లిదండ్రుల చెంతకు చేరాడు. ఓ ఆగంతకుడు రెక్కీ నిర్వహించి సినీ ఫక్కీలో ఆ విద్యార్థిని పాఠశాల నుంచి బయటకు పిలిపించుకొని మాయ మాటలు చెప్పి అపహరించుకు పోయాడని తేలింది. కాగా సోమవారం ఉదయం విద్యార్థి విష్ణువర్ధన్‌చే తండ్రి నాగార్జునకు ఇంటర్నెట్ కాల్ చేయించిన ఆగంతకుడు కర్నూలులోని చెక్ పోస్టు వద్ద దిగబెడతామని సమాచారమిచ్చాడు. ఈ విషయంతో అందరూ సంతోషపడ్డారు. వెంటనే తండ్రితోపాటు బంధువులు కర్నూలుకు పయనమయ్యారు. అయితే ఆగంతకుడు విద్యార్థిని వదిలిపెడతాననే ప్రదేశం మార్చి చెబుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు దాగుడు మూతలు ఆడాడు. చివరకు సత్యసాయి జిల్లా కదిరిలో విష్ణువర్ధన్‌ను వదిలిపెట్టాడు. దీంతో తండ్రి అక్కడికి వెళ్లి విద్యార్థిని తీసుకొచ్చారు. నిందితుని కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎట్టకేలకు కిడ్నాప్ కథ సుఖాంతం అవ్వడంతో మండలంలో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థిని అదృశ్యం.. తెల్లవారేలోగా ప్రత్యక్షం

జూపాడుబంగ్లా: ఆదివారం రాత్రి 7.30గంటల వరకు పాఠశాలలో ఉన్న 8వ తరగతి విద్యార్థిని పల్లవి ఆ తర్వాత స్టడీ అవర్‌లో కూర్చోకుండా మిస్సింగ్ కావడంతో స్థానిక కస్తూర్బా పాఠశాలలో రాత్రంతా టెన్షన్ నెలకొంది. విషయం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో ఎస్‌ఐ మారుతిశంకర్ విద్యార్థిని మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా, తెల్లవారే సరికి విద్యార్థిని పాఠశాలలో కనిపించడంతో ఉత్కంఠతకు తెరపడింది. వెంటనే పల్లవిని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లగా వెళ్లగా.. పోలీసులు ఆమెను తహసీల్దార్ పుల్లయ్యయాదవ్ వద్ద సరెండర్ చేశారు. సంఘటపై తహసీల్దార్ విచారించగా.. పాఠశాలలో ఉన్న చిన్నపాటి చెట్ల మధ్యన నల్లని డ్రస్సు వేసుకొని విద్యార్థిని పడుకొని ఉండిపోవటంతో కనిపెట్టలేకపోయామని ఉపాధ్యాయులు పేర్కొనడం గమనార్హం.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పాములపాడు/వెలుగోడు/ శ్రీశైలంప్రాజెక్ట్/ పగిడ్యాల/నందికొట్కూరు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఆయా గ్రంథాలయాల్లో గ్రంథాలయాధికారుల ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. పాములపాడులో సర్పంచు మేకల భాగ్యమ్మ, వెలుగోడులో ఎంపీపీ లాలం రమేష్, పగిడ్యాలలో జెడ్పీటీసీ పుల్యాల దివ్య, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నందికొట్కూరులో సబ్‌జైల్ అధికారి మల్లయ్య.. రాష్ట్రపతి అవార్డు గ్రహీత లిక్షితశ్రీని సన్మానించారు. సున్నిపెంట గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులు గ్రంథాలయ ఉద్యమ నాయకులకు నివాళులర్పించారు.

శ్రీశైలంలో విదేశీ భక్తులు

శ్రీశైలం: శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం అమెరికాలోని వివిధ ప్రాంతాల నుంచి వేదశీ భక్తులు విచ్చేశారు. విదేశీ భక్తుల బృందం స్థానిక హోటళ్లలో ఆంధ్రా రుచులను ఆస్వాదిస్తూ చాలా అద్భుతంగా ఉన్నాయని నిర్వాహకులను ప్రసంశించారు. పలు ఆహార పదార్థాలను రుచి చూసి వీటిని ఎలా తయారు చేస్తారని అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మహానంది: మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు (22) ఆదివారం రాత్రి బైక్‌పై ఇంటికి వస్తుండగా బండిఆత్మకూరు మండలం వెంగళరెడ్డిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాలకు, అక్కడి నుంచి కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఎస్‌ఐ మల్లికార్జున తెలిపారు.

బైక్‌పై గడ్డి మోపులు పడి ముగ్గురికి గాయాలు

మహానంది:గాజులపల్లె, గిద్దలూరు ఘాట్‌రోడ్డులోని బోయిలకుంట్ల మెట్ట వద్ద వరిగడ్డి లోడుతో వెళ్తున్న బొలెరో వాహనంపై ఉన్న గడ్డిమోపులు బైకుపై పడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు..బండిఆత్మకూరు మండలం బి.కోడూరు నుంచి గిద్దలూరుకు వెళ్తున్న బొలెరోపై ఉన్న గడ్డి మోపులు ఓ బైకుపై పడగా అదుపు తప్పి కింద పడింది.మరో బైకు కూడా కిందపడటంతో ముగ్గురికి గాయాలయ్యాయి. రెండు బైకులపై ఉన్న గాజులపల్లెకు చెందిన ఇర్ఫానా, జమాలు, గౌసు గాయపడ్డారు. గాయపడినవారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

అక్రమంగా తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు

పాములపాడు: అక్రమంగా త్రవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈఈ మనోహర్‌రాజు అన్నారు. మండలంలోని జూటూరు గ్రామంలో ఎస్ఆర్‌ఎంసీ 6.5కిలో మీటరు వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన ప్రదేశాన్ని సోమవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ఏఐ పనులకు గాను గుత్తేదారు భూగర్భ, నీటిపారుదల శాఖల నుంచి ఎలాంటి అనుమతుల్లేకుండా అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నారన్న సమాచారంతో పరిశీలించామన్నారు. అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్చరిస్తూ.. ప్రస్తుతం తవ్విన వాటికి సంబంధించి జరిమానా చెల్లించాలని గుత్తేదారు కంపెనీ సిబ్బందిని ఆదేశించారు. డీఈఈ నాగమధుసూదన్‌రావు, ఏఈఈలు తిమ్మారెడ్డి, జగదీష్‌యాదవ్, మధుసూదన్‌రావు తదితరులు ఉన్నారు.

కొండ చిలువల కలకలం



మహానంది: మండలంలోని అయ్యన్ననగర్, బండిఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామాల్లో సోమవారం కొండచిలువలు కనిపించడంతో స్థానికులు ఆందోళన చెందారు. అయ్యన్ననగర్ వద్ద కనిపించిన కొండచిలువను అదే గ్రామానికి చెందిన స్నేక్‌క్యాచర్ మోహన్ పట్టుకుని నల్లమల అడవిలో వదిలేశారు. పార్నపల్లెలోని కొండచిలువను అటవీశాఖ అధికారులు పట్టుకుని అడవిలో వదిలిపెట్టారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న కేడీసీసీబీ చైర్ పర్సన్ ఎస్వీ విజయ మనోహరి

మిడుతూరు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కేడీసీసీబీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి అన్నారు.సోమవారం పీరు సాహెబ్ పేట సహకార సొసైటీ ప్రాంగణంలో సొసైటీ అధ్యక్షుడు నాగతులసీ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి అభ్యర్థిన మేరకు సొసైటీకి నూతన భవనం, గోడౌన్, స్టోరింగ్ రూము, సొసైటీ స్థలం ఉంటే షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు పెట్రోల్ బంకు ఏర్పాటుకు ప్రాణాళికలు సిద్ధం చేసుకుంటే మంజూరు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మమ్మ, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రాహత్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సోమవార పూజలు

కొత్తపల్లి : మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత తాండవమల్లేశ్వరస్వామి ఆలయం సంగమేశ్వరం, కొలనుభారతిదేవి ఆలయాల్లో భక్తులు భక్తితో కార్తీక సోమవార పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆత్మకూరు: శ్రీరుద్రకోడూరు క్షేత్రంలో శ్రీరుద్రకోటేశ్వర, రుద్రాణి అమ్మవార్లకు విశేషపూజలు చేశారు.

నందికొట్కూరు: పట్టణంలోని జమ్మిచెట్టు వద్ద మున్సిపల్ చైర్మన్‌దాసి సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములతో పాటు, ఇతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహానంది: ఆలయానికి వచ్చిన భక్తులు ముందుగా కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం నందిస్తూపం, రాజగోపురం ముందు, నాగులకట్ట వద్ద కార్తీకదీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. బండిఆత్మకూరు మండలంలోని ఓంకారంలో భక్తులు శ్రీ గంగా, ఉమా సమేత ఓంకార సిద్ధేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేపట్టారు.

సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి



శిల్పాకార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన కార్యకర్తలు

ఆత్మకూరు: పట్టణంలో ఈ నెల 24న భారీ ఎత్తున నిర్వహిస్తున్న సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారు. బస్సు యాత్రకు సంబంధించి పట్టణంలో, వైఎస్సార్ స్మృతి వనం వద్ద ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. అనంతరం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్‌సీపీ స్మృతివనంలో దివంగత నేత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని చెప్పారు. అక్కడి నుంచి ఆత్మకూరుకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గం సీనియర్ నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి, బాల స్వామి యాదవ్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీకవనభోజన మహోత్సవం

పట్టణంలోని బైరాపురం షేక్‌మహబూబ్‌బాషాకు చెందిన మామిడి తోటలో సచివాలయం, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వన భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కార్తిక్ రెడ్డి, శిల్పా భువనేశ్వరరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ అలాన్ చొంగ్ టెరాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శిల్పా కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎస్సీజీపాలెంకు చెందిన రమణ, వినోద్, గౌస్, రవి, రాజు, నాగన్న, రాజేష్ , దేవ, ఆనంద్, కిరణ్‌కుమార్, నాగన్నలకు చెందిన 25 కుటుంబాలు పార్టీ కండువా కప్పుకున్నాయి.